1

# ఆరాధనలో వాద్య సంగీతమును గూర్చిన విషయము ఏ వైపుయున్నది?

దేవునిని తాము ఆరాధించుటలో వాద్య సంగీతమును క్రైస్తవులు ఉపయోగించ వచ్చునో, లేదో అనునది ఒక పాత ప్రశ్న అయితే కొందరు ఈ కాలమునందు దానియందు ఆసక్తిని కలుగజేసుకొనుచున్నారు. ఇంత క్రితము గాత్ర సంగీతమును (a cappella)[1] మాత్రమే పాడుటకు ఉపయోగించిన కొన్ని స్థానిక సంఘములు తమ ఆరాధనలో తమ గాత్రముతో పాటలు పాడుటతో పాటుగా వాద్యములను ఉపయోగించి కలిపి పాడుటను చేర్చుటకు నిర్ణయించిరి. కొన్ని స్థానిక సంఘములు యువ కార్యక్రమములలో వాద్య సంగీతమును అనుమతించుచున్నారు.

2007 జూన్ నందు, పెప్పర్‌డైన్ విశ్వవిద్యాలయము (Pepperdine University) గాత్ర సంగీతము అను అంశము పై – "ఆరోహణ గాత్రము" ("The Ascending Voice") – అంతర్జాతీయ సంగీత సదస్సును (international symposium)ను నిర్వహించెను. ఆ పోటీల ద్వారా, నేను అనుకొన్న దానికంటే ఎక్కువ మంది పోటీదారులు గాత్ర సంగీతము (a cappella singing) కొరకై పోటీపడిరని నేను యెరిగితిని.

ఆర్తడాక్స్ జూస్ మరియు గ్రీక్ ఆర్తడాక్స్ కథోలిక్స్ (Orthodox Jews and Greek Orthodox Catholics) తమ ఆరాధనలో వాద్య సంగీతములు ఉపయోగించరని మనకు తెలుసు మరియు ఇప్పుడు మెన్నోనైట్స్, రిఫార్మ్‌డ్ ప్రెస్బిటోరియన్స్ మరియు ప్రిమిటివ్ బాప్టిస్ట్స్ (Mennonites, Reformed Presbyterians, and Primitive Baptists) కూడ మనము యెరుగవలెను. "వాటికన్‌లో పోప్ యొక్క వ్యక్తిగతమైన సొంత చాపెల్ నందు ఈ రోజు కూడ, వాద్య సహకారము లేని పాటలు వినిపించును."[2]

ఈ అంశముపై ఒక క్రొత్త సాహిత్య విభాగము కూడ ప్రస్తుత సంవత్సరములలో నిర్వచించెను. జాన్‌ప్రైస్ (John Price) అను రిఫార్మ్‌డ్ బాప్టిస్ట్ సువార్తికుడు, నూతన *ఆరాధనపై పాత కాంతి* (*Old Light on New Worship*) అను రచన చేసెను,[3] ఈ *రచన* గాత్ర సంగీతము కొరకైన విషయమును విలువైన పఠనముగా చేసెను. "For A Cappella"[4] అను శీర్షిక గల webpage కూడ గమనించు విలువైన రచనలను మరియు చర్చలను పేర్కొనెను. రిచర్డ్ ఇ. ఉల్ఫే (Richard E. Wolfe) *పాటలు, వాయించెడు తాళము, మరియు వాద్య పరికరములను* ప్రచురించెను[5] మరియు దేవ్ మిల్లర్ (Dave Miller) *Richland Hills & Instrumental Music*ను అందించెను.[6]

నేను జన్మించుటకు ముందు తన బహుమతి కొరకై వెళ్ళిపోయిన నా తాత, విరాళముగా యిచ్చిన స్థలములో మా చిన్ని టెక్సాస్ పట్టణము నందు చర్చి బిల్డింగ్ నిర్మించబడెను. ఎప్పుడైనను వాద్య సంగీతము బిల్డింగ్‌నందు ఉపయోగించబడినట్లయితే, ఈ స్థలము ఆయన యొక్క వారసులకు తిరిగి వెళ్ళును అను షరత్తుతో వీలునామా వ్రాయబడెను. వాద్య

సంగీతమును ఉపయోగించు కోరికగల సంఘంనుండి తన ఆస్థిని తిరిగి పొందుటకు ఆయన తరము ఎదుర్కొను సమస్యతో ఆయన ఈ విధముగా వ్యవహరించెను. నా వారసత్వానికి నేను కలత చెందను.

నేను కాలేజీలో చదువుచున్నప్పుడు, చార్లస్ హెచ్. రాబర్ట్సన్ (Charles H. Roberson) నాకు బోధించెను, ఈయన *What Jesus Taught*[7] (యేసు యేమి బోధించెను) అను శీర్షికగల పుస్తకమునొక దానిని ప్రచురించెను. "వాద్య సంగీతము" అను శీర్షిక గల పుటయందు కేవలము ఒకే మాట కలదు. "Nothing" (యేమియు చెప్పలేదు). ఈ విషయమునకు సంబంధించి ఇది యథార్థమైన మాట (statement) అని నేను ఇప్పటికి భావించుచున్నాను.

## ఈ ప్రశ్నకు జవాబును ఎట్లు నిర్ణయించకూడదు

**అసందర్భ లేఖన భాగములచే కాదు**

నేను అరువది సంవత్సరముల క్రితము సువార్త పని చేయుటను ప్రారంభించితిని, యూదుల ఆరాధనలో వాద్య పరికరముల సహకారము కలిగి పాటలు పాడుట దావీదు ఊహించుట వలన ప్రవేశపెట్టబడెనని మరియు ఆమోసు దానిని ఖండించెనని నేను పూర్తిగా నమ్మితిని. ఈ నా ఆలోచనకు ఆధారమైన లేఖన భాగము ఆమోసు 6:1–5: "నిర్విచారముగానున్నవారికి శ్రమ ... స్వరమండలముతో కలిసి పిచ్చిపాటలు పాడుచు, దావీదువలెనే వాయించు వాద్యములను కల్పించు కొందురు" (KJV). పురాతన కాలపు రబ్బీలు ఈలాగు చెప్పిరి, ఏమైనప్పటికి, ఒకడు తన బోధకులందరి యొద్ద నుండి నేర్చుకొనవలెను మరియు నేను అట్టి జీవిత ప్రకియను అలవరచుకొనుటకు ప్రయత్నించుచున్నాను.

నేను, సామ్ హోస్టన్ స్టేట్ విశ్వవిద్యాలయము (Sam Houston State University) (అప్పుడు కళాశాల)లో కలిసికొనిన ఒక మత శాఖల సువార్తికుడు నాకు ఈలాగు తెలియజేసెను, వాద్య సంగీతములను ఉపయోగించుట దావీదుచే ఆజ్ఞాపించబడెను మరియు రాజైన హిజ్కియాకు ఆజ్ఞాపించెను. ఆయన 2 దినవృత్తాంతములు 29:25 వచనంను ఉపయోగించుటచే తన వ్యాఖ్యను సమర్థించుకొనెను:

> మరియు దావీదును, దావీదు రాజుకు దీర్ఘదర్శియైన గాదును ప్రవక్తయైన నాతానును చేసిన నిర్ణయముచొప్పున యెహోవా మందిరములో తాళములను స్వరమండలములను సితారాలను వాయించుటకై అతడు [హిజ్కియా] లేవీయులను ఏర్పాటుచేసెను. *ఆలాగు జరుగవలెనని యెహోవా తన ప్రవక్తల ద్వారా ఆజ్ఞాపించియుండెను* (KJV నొక్కి చెప్పింది నాది).

నేను అంతకు ముందు ఎన్నడు ఆ లేఖనమును గూర్చి ఆలోచించలేదు. ఆయన తన మనస్సులోని ఆలోచనలను నాతో పంచుకొనిన దానిని బట్టి నేను ఆయనకు ఎల్లప్పుడు కృతజ్ఞుడను. అయితే, పాటలు పాడుట క్రొత్త నిబంధన ఆరాధనలో భాగము కాదు అని మరియు ఆ ఆరాధనలో గాత్ర సంగీతమును ఒక భాగముగా చేయుట తప్పైయున్నది అని ఆయన నొక్కి చెప్పినప్పుడు నేను ఇప్పటివలెనే విబేధించితిని.

నన్ను తడబాటుకు గురిచేసిన ఈ రెండు వచనములను, ఒకటి ఆమోసు గ్రంథములో వున్నది. మరియొకటి 2 దినవృత్తాంతములలో ఉన్నది. నేను మరింతగా ప్రవక్తలను చదివినప్పుడు, లేఖన భాగముల యొక్క అర్థమును నిర్ణయించుటకు సందర్భ లేఖన భాగముల పద్ధతి (proof-texting)[8] సరియైన మార్గము కాదని నేను గ్రహించితిని. మనము ఉపయోగించు ఆమోసు 6:5 వచనం అట్లు చేయుచున్నది. ఆమోసు గ్రంథము నందలి లేఖనభాగము యొక్క సందర్భము ఏ మాత్రము ఆరాధనకు సంబంధించినది కాదు. అక్కడ ప్రస్తావించబడిన ఇతర చర్యలు ఆరాధనకు సంబంధించినవి కావు; అవి ఆహ్లాదముకు సంబంధించినవై యున్నవి. ఈ పట్టికను గమనింపుము: ఈ ప్రజలు ఏనుగు దంతపు మంచములపై పండుకొనుచున్నారు. గొఱ్ఱెల దొడ్డి నుండి గొఱ్ఱెలను మరియు పశువుల దొడ్డినుండి దూడలను తినుచున్నారు. విగ్రహ సంబంధమైన పాటలు పాడుచున్నారు. వాద్యములను కల్పించుచున్నారు మరియు శ్రేష్ఠమైన నూనెలను పూసుకొనుచున్నారు. ఆమోసును భయపెడుతున్న, ఉత్తర రాజ్య నాశనమును గూర్చి బాధ్యత లేకుండుటను బట్టి వారు దోషులైరి. వారి యొక్క అజాగ్రత్త, బద్ధకముతో కూడిన జీవితము మరియు వాస్తవ పరిస్థితులను గూర్చి దృష్టి లేకపోవుట ఖండించబడెను. పాత ఈ లేఖనభాగము ఆరాధనను గూర్చిన వాదనలో భాగముగా ఎంత మాత్రమును పేర్కొనబడరాదు. దీనికి ఒప్పించు శక్తిలేదు.

**మానవ అభిప్రాయములచే కాదు**

ఈ మధ్య కాలముననే, వాద్యములు ఉపయోగించుటను సమర్థించు ఒక స్త్రీ నన్ను పిలిచెను. వాద్యము క్రొత్త నిబంధనలో ప్రస్తావించబడలేదు గనుక అది ఉపయోగించబడరాదు అను ఆలోచనను తిరస్కరించవలెనని ఆమె ఉద్దేశించెను. నోవాహు దేవుని యొక్క ఆజ్ఞలను అనుసరించి ఓడ కట్టుకొనెను అని ఆమె చెప్పెను (దీనిని ఎవ్వరు ప్రశ్నించరు); అయితే నోవాహు వాటితో పాటు అని ప్రస్తావించెను, మంచములు, కుర్చీలు, బల్లలు మరియు తలగడలు ఖచ్చితముగా తీసుకొనెను. నా ప్రత్యుత్తరము యేమైయున్నదనగా, “నోవాహు వీటిని ఓడలో కలిగియుండెనని ఎట్లు నీవు యెరిగితివో నాకు నీవు చూపించగలిగినట్లయితే,” అప్పుడు చర్చను మనము కొనసాగిద్దాము. మానవ అభిప్రాయములు బైబిలు యొక్క అధికారమును నిర్ణయించకూడదు.

**అందులో పాల్గొన్నవారి జీవితాలను గమనించుట ద్వారా కాక**

యోమింగ్ అను పట్టణములో వున్న ఒక వ్యక్తి నాకు ఈ–మెయిల్ (e-mail) పంపెను, అందుకు అతడు తాను వాద్యములను ఉపయోగించుట యందు విశ్వాసముంచుచున్నానని తన్ను గూర్చి చెప్పుకొనెను, అయితే ప్రస్తుతము అతడు వాద్యములను ఉపయోగించని ఒక చిన్న స్థానిక సంఘముతో కలిసి ఆరాధించుచుండెను. అతడు రెండు గుంపులలో వున్న ప్రజల యొక్క జీవితాలను పరిశీలన చేయుచుండెను. మరియు ఈ ప్రశ్నను గూర్చి ఆలోచించుచుండెను. అతడు, తను ఎక్కడ ఆరాధించవలెనో అను దానిని ఎక్కడైతే క్రైస్తవుల యొక్క జీవితాలు అత్యంత ఆశాజనకముగా నుండు అతడు కనుగొనునో దానిని ఆధారము చేసుకొని అక్కడ అతడు ఆరాధించుటకు ఉద్దేశించెను. ఇక్కడ ఒక విషయము గమనించవలెను, ప్రతి మతశాఖ దానియందు విశ్వాసులైన సభ్యులను, భేదము కలవారిని, మరియు భ్రష్టులను

కలిగియుండును. మానవులను బట్టి నిర్ణయించు పద్ధతి తప్పుత్రోవ పట్టించునదైయున్నది. వచ్చు ఫలితము పూర్తిగా అతడు ఎటువంటి వారినైతే తన పరిశోధనలో చేర్చునో వారిపైన ఆధారపడి వుండును. బైబిలుకు సంబంధించిన ఎటువంటి ప్రశ్ననైనను నిర్ణయించు పద్ధతి ఇదికాదు.

వివిధ రకాలైన కళాశాలలలోను మరియు విశ్వవిద్యాలయములలోను నేను గడిపిన సంవత్సరములు అనేక మత శాఖలకు చెందిన వ్యక్తులను నేను కలుసుకొనేటట్లు చేసెను. విభిన్నమైన మతశాఖలకు చెందిన నలుగురు బైబిలు ఆచార్యులు (బైబిలు professors) పాల్గొన్న బైబిలు ఎక్సజీసీస్ కార్యక్రమము (biblical exegesis project) నందు నేను పాల్గొంటిని. న్యూ యింటర్ నేషనల్ వర్షన్ బైబిలు అనువాద ప్రక్రియ (NIV Bible translation project) విషయంలో కూడ ఇది వాస్తవమైయున్నది. నేను అనేకమంది ఉన్నతమైన ఆత్మసంబంధమైన, ఆసక్తిగల ప్రజలను కలిసికొంటిని. మేమందరము భిన్నమైన వ్యక్తులము, కానీ నేను వారి యొక్క తాత్వికమైన విశ్వాసములను (theological beliefs) తిరస్కరించలేదు. ఎందుచేతననగా నేను వారికంటే ఉన్నతమైన వాడినని నేను భావించితిని.

## ప్రస్తుత పరిస్థితి విషయంలో యేమి జరుగవలెను?

కొన్ని సంవత్సరముల క్రితము, "ప్రవక్తల యొక్క నైతిక బోధల" ("The Moral Teachings of the Prophets") పై, లింకన్ థియోలాజికల్ సెమినరీ, లింకన్, యిలినోయిస్ (Lincoln Theological Seminary, Lincoln, Illinois) నందు వార్షిక ఉపన్యాసములు (academic lectures)కు నేను ఆహ్వానించబడితిని. నేను వారి యొద్ద నుండి ఎటువంటి ప్రత్యేక మినహాయింపుల కొరకు అడుగను లేదు, వారు ఎటువంటి ప్రత్యేక మినహాయింపులు నాపైన ఆపాదించను లేదు. నేను వాదించు బాధ్యతను తీసుకోలేదు (లేదా) ప్రవేశపెట్టలేదు. ఉపన్యాసములు జరుగనప్పుడు. ప్రతిసభ వాద్య సంగీతములు మ్రోగించుటతో ప్రారంభమాయెను. నేను అక్కడ వున్నప్పుడు, నిర్వాహణాధికారి (dean) మర్యాద పూర్వకముగా భోజనమునకు ఇంటికి ఆహ్వానించెను. సంభాషణల పరంపరలో, అతను నన్ను ఈలాగు అడిగెను, వాద్య సంగీతకారులతో అవాద్య సంగీతకారులను (instrumentalists, non-instrumentalists) ఏకము చేయుటకు ప్రస్తుత ప్రయత్నములను గూర్చి ఏమి అనుకొనుచున్నారు. నేను నెమ్మదిగానైనను, యథార్థతతో అతనికి ఈలాగు చెప్పితిని, అతడు ఎట్లు వాద్యములను త్యజించగలడో నేను చూడలేదు, అదే విధముగా మేము ఎట్లు దానిని అంగీకరించగలమో కూడ నేను చూడనులేదు. (ప్రస్తుత పరిణామములు నేను అప్పుడు చేసిన మాట యొక్క రెండవ భాగము పట్ల అంతగా పట్టించుకొనకుండా అప్రధాన్యము చేసెను. అయితే, అనేకమంది ప్రజలు ప్రస్తుత పరిణామములకు వ్యతిరేకముగా గట్టిగా నిలబడిరి) ఆ నిర్వాహణాధికారి ఈలాగు చెప్పెను, ఎప్పుడైనను ఐక్యత సాధించబడితే ఏభై సంవత్సరముల వయస్సు కంటే తక్కువ వున్న సువార్తికులు దానిని తీసుకొని రావలసియున్నది. ఆయన యొక్క అర్థము యేమైయున్నదో నేను సులువుగానే చూడగలను. ఈ ప్రశ్నపై కేంద్రీకరించబడిన ప్రసంగములను ఎన్ని గత యాభై సంవత్సరములలో మనము వినియున్నాము? ఎన్ని తరగతులు ఎటువంటి తీవ్రత గల రీతిలోనైనను బోధించబడెను? మన సువార్తికులు మరియు బోధకులు ఈ అంశము పై మాట్లాడుటను మానివేసిరి. అందుచేత మనము యోసేపును

ఎరుగని ఒక క్రొత్త రాజు వలె మనము అయిపోతిమి (అందుచేత మాట్లాడము). సంఘములో ఎక్కువ మంది ప్రజలు ఈ విషయమును అంత తీవ్రమైనదిగా పరిగణించుట లేదు. వాద్యముల ఉపయోగమును సమర్థించుటకు సమర్పించు పాత వాదనలు వారికి క్రొత్తగా మరియు సమాధానము చెప్పనివిగా అనిపించుచున్నవి. బైబిలు యౌవన పాలకులు మరియు పాతపాలకులకు సంబంధించిన మరియు ఆ సందర్భము యొక్క ఫలితమును గూర్చిన ఒక కథను కలిగియున్నది (1 రాజులు 12:6-11).

*ది క్రిస్టియన్ క్రోనికల్* (*The Christian Chronicle*) అను పత్రిక 2007 అక్టోబరు ప్రతిలో గాత్ర సంగీతమును ఉపయోగించుటను (a cappella singing) గూర్చి 55 సంవత్సరముల మరియు అంతకంటె తక్కువ వయస్సుగల వందలాది బోధకుల సంతకములతో కూడిన ప్రకటనను డబ్బు తీసుకుని ప్రచురించెను.[9] అదే ప్రతి "శాంతి కొరకై ఒప్పందము" ("A Pact for Peace")తో కూడిన ఇరవైదవ మరియు చివరి ఐక్యతా సమావేశముకు హాజరైన ఐదువందల సువార్తికుల కంటే ఎక్కువైన వారు సంతకము చేసిన దానిని ప్రచురించెను.[10] గాత్రముతో పాటలు పాడు క్రీస్తు సంఘములు మరియు వాద్యములు ఉపయోగించుటచే పాటలు పాడు సంఘములు ఏకము కావలయును అను విశ్వాసము గల ప్రతి యొక్కరు అంగీకారముతో సంతకములు చేసిరి. వాద్య సంగీతమును గూర్చి ప్రశ్న ఇప్పటికి ఉనికిలో వున్నది.

---

సూచనలు

[1]"గాత్రము సంగీతము" (a cappella) అక్షరార్థముగా అర్థము "ఆలయము యొక్క పద్ధతిలో" వాద్య సహకారము లేకుండ పాటలు పాడుటను తెలుపుచున్నది. [2]Henry Wilder Foote, *Three Centuries of American Hymnody* (Cambridge: Harvard University Press, 1940; reprint, Hamden, Conn.: Archon Books, 1968), 87. [3]John Price, *Old Light on New Worship* (Avinger, Tex.: Simpson Publishing Co., 2007). [4]Foracappella.org ను సంప్రదించుము. [5]Richard E. Wolfe, *Songs, Cymbals, and Tambourines: The Music of Scripture* (Nashville: 21st Century Christian, 1998). [6]Dave Miller, *Richland Hills & Instrumental Music: A Plea to Reconsider* (Pulaski, Tenn.: Sain Publications, 2007). [7]Charles Heber Roberson, *What Jesus Taught* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1930), 480. [8]"అసందర్భానుచిత లేఖనములు" (proof-texting) అను పదము ఒక విషయమును బుజువు చేయు ప్రయత్నములో పూర్తిగా సందర్భమునకు చెందని లేఖనములను (లేదా మిగతా అధికార పూర్వకమైన లేఖన భాగములు) ఎత్తిచూపుటైయున్నది. [9]"A Time to Speak," *The Christian Chronicle* 64 (October 2007): 24-25. [10]"More than 500 sign 'Pact for Peace' at Forum," *The Christian Chronicle* 64 (October 2007): 6.